నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం । తెలంగాణ
2 డిసెంబర్ 2025

బాల్య వివాహాలను అరికట్టాలి....
కేంద్ర సమన్వయకర్త డా. దయ అరుణ...
జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో అవగా హన సదస్సు

సుల్తానాబాద్,డిసెంబర్ 01(నినాదం): బాల్యవివాహాలను అరికట్టేం దుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయకర్త డా.దయ అరుణ, జండర్ స్పెషలిస్ట్ జె సుచిత్రలు పిలుపునిచ్చారు. బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం ద్వారానే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించవ చ్చునని అన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లోని ఉమామహేశ్వర మండల సమైక్యకార్యాలయంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన,లింగ వివక్షత, బాలల హక్కులు, ఉన్నత విద్య, ఫోక్సో చట్టం, సఖి సేవలు, టోల్ ఫ్రీ నంబర్లు – 1098, 181, 112, 14567, 155326పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మంలో ఏపీఎం ఆశాడపు కనకయ్యతోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత
ఎస్సై చంద్ర కుమార్

సుల్తానాబాద్, డిసెంబర్ 1(నినాదం): పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి యజమానికి అప్పగించామని సుల్తాన్ బాద్ ఎస్సై చంద్రకుమార్ తెలిపారు. సుల్తాన్ బాద్ మున్సిపల్ కేంద్రానికి చెందిన చిట్టవేణి లచ్చయ్య అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు సాంకేతిక పరిజ్ఞానంతో కనిపెట్టి అప్పగించామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెల్ ఫోన్ పోగొట్టుకున్న, దొంగతనానికి గురైన వెంటనే సిఈఆర్ఐ పోర్టల్లో నమోదు చేసుకోవా లని, తిరిగి పొందే అవకాశం ఉందని చెప్పారు. ఇట్టి అవకా శాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏదైనా విలువైన వస్తువులు దొరికి నట్లైతే పోలీస్ స్టేషన్లో అప్పగించాలని అన్నారు.

6న ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటన..
నిమిత్తం దేవరకొండకు వస్తున్నందున రాష్ట్ర ఏర్పాట్ల పరిశీలన. కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 1 (నినాదం) : ఈనెల 6 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా, దేవరకొండ మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తం దేవరకొండకు వస్తున్నందున ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు సోమవారం పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ కార్యాలయంలో అధికారులతోముఖ్యమంత్రిరాక ఏర్పాట్లపై సమీక్షించారు. శంకుస్థాపన చేయనున్న పనులు, హెలిపాడ్, బహిరంగ సభ, తదితర అంశాలపై ఆమె చర్చించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని అధికారులకు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాకూడదని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల ,ఎం కె ఆర్ కాలేజ్ పరిసరాలు, అలాగే ముదిగొండ రోడ్‌లో హెలిప్యాడ్, శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు,పబ్లిక్ మీటింగ్ స్థలాలను పరిశీలించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, అదనపు ఎస్ పి వెంకటేశ్వర్లు, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, డి ఎస్ పి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి ,ట్రాన్స్కో ,జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి, తదితర శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి..
సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు
ఐదవ మహాసభల గోడ పోస్టర్ ఆవిష్కరణ

సుల్తానాబాద్, డిసెంబర్ 01(నినాదం): కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని పెద్దపల్లి జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు.సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహా సభల గోడ పోస్టర్ ను సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దుచేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా శ్రమశక్తి నీతి 2025 పేరుతోటి కార్మిక హక్కులను, సౌకర్యాలను కాలరాసే నూతన విధానాన్ని తీసుకొచ్చిందని దీన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. డిసెంబర్ 7, 8, 9 మూడు రోజులపాటు మెదక్ పట్టణంలో సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు జరుగుతున్నాయని డిసెంబర్ 7న కార్మిక ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని ముఖ్య అతిథులుగా

సిఐటియు అఖిలభారత అధ్యక్షురాలు హేమలత జాతీయ నాయకులు బి.వి, రాఘవులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని అన్నారు.కార్మిక వర్గ విముక్తి కోసం పోరాడుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభల జయప్రదానికి అన్ని రంగాల ఉద్యోగులు, కార్మికులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, మల్లేష్, సురేష్, రాజయ్య, రామ్మూర్తి, లక్ష్మణ్, నర్సింగ్, పాపయ్య, జయరాజ్, సత్తయ్య, స్వామి, శ్రీనివాస్, మధు, ఓదెలు, రాజలింగు, నాగయ్య, రాములు, రాజేశ్వరి, న్యాతరిలక్ష్మి, గంగమ్మ, లక్ష్మి, భాగ్య, లత, సంధ్య, రామ, లత, రాజమణి, సువర్ణ నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి..
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్, డిసెంబర్ 1(నినాదం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి జిల్లా ఏలిగేడు మండలం శివపల్లి గ్రామం లోని తన నివాసంలో సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ నాయకులతో జరగబోయే ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని, ప్రతీ ఒక్క కార్యకర్త సమన్వయంతో కలిసికట్టుగా పార్టీ బలోపే తానికి

కృషి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామగ్రామాన వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కష్టపడాలని అలాగే ప్రతిపక్షాలు అవలంబించే తీరును ప్రజలకు ఎప్పటిక ప్పుడు తెలుపుతూ చైతన్యంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మండల అధ్యక్షులు చిలుక సతీష్, పన్నాల రాములు తోపాటు పడాల అజయ్ గౌడ్ కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఆటకు వెళ్లి శవంగా మారి....
పక్కింటి నీటి సంపులో చిన్నారి మృతదేహం
పాప మృతిపై అనుమానాలు
పోలీసులకు కుటుంబసభ్యుల ఫిర్యాధు

ఇల్లందు, డిసెంబర్ 1, (నినాదం): ఇంటి నుండి ఆటకు వెళ్లి పక్కింటి నీటి సంపులో నాలుగేళ్ల చిన్నారి శవమై తేలింది.ఈ ఘటన సోమవారం ఇల్లందు మండలంలోని సుంకరగూడెలో జరిగింది.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం... మండలంలోని మామిడిగూడెం పంచాయతీ సుంకర గూడెంలో ఓ ఇంటి ఆవరణలోని నీటి సంపులో పడి ప్రాన్సీ (4)అనే చిన్నారి మృతి చెంది%శీ%ది . సుంకరగూడెం గ్రామానికి చెందిన ప్రభాకర్, తేజ్యా దంపతుల చిన్న కుమార్తె అయిన ప్రాన్సీ ఆడుకోవడానికి వెళ్లి ఎంతసేపటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఊరంతా గాలించారు. ఈలోపు గ్రామంలోని మరో ఇంటి ఆవరణలో ఉన్న నీటి సంపులో సదరు చిన్నారి మృతదేహం కనిపించింది. దీంతో కుటుంబ సభ్యులు ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు. కాగా చిన్నారి మృతిచెందిన సంపు ఉన్న ఇంటి గేటుకు తాళం వేసి ఉంది. నాలుగేళ్ల చిన్నారి ఆ గేటు ఎలా ఎక్కి

అందులో పడుతుందని పలువురు అనుమానం వ్యక్తంచేసారు. చిన్నారి కుటుంబ సభ్యులు సైతం పై అంశంతో ఏకీభవిస్తున్నారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

రాబోయే రోజుల్లో రామగుండంను అద్భుత నగరంగా తీర్చిదిద్దుతా..
800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం చేసి తీరుతా
రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని, డిసెంబర్ 1(నినాదం): రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రం ఏర్పాటు కోసం ఎవరు అడ్డువచ్చినా నిర్మాణం పూర్తి చేసి తీరుతానని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బి పవర్‌హౌజ్ గడ్డ నుండి మజీద్ టర్నింగ్ వరకు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు నిర్వహించిన భారీ ర్యాలీతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు

మజీద్ టర్నింగ్ వద్ద ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత ప్రభుత్వం రామగుండాన్ని చీకటి గుండంగా మార్చిందని, ప్రస్తుత ప్రభుత్వం వెలుగుల గుండంగా మార్చే దిశగా ముందడుగు వేసిందని అన్నారు. రామగుండంలో విద్యుత్ కేంద్రం ఏర్పాటుపై మాజీ మంత్రి హరీష్ రావు అభ్యంతరాలు వ్యక్తం చేయడం దుర్మార్గం అని

విమర్శించారు.1972లో అప్పటి సీఎం పీవీ నరసింహారావు 62.5 మెగావాట్ల విద్యుత్ కేంద్రం స్థాపించగా, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి 800 మేగావాట్ల కేంద్రం కోసం అంకురార్పణ చేయడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రామగుండం అద్భుత నగరంగా మారనుందని ఎమ్మెల్యే నమ్మకం వ్యక్తంచేశారు.

మంచివాళ్ల పట్ల శ్రీరాముడిలా, అక్రమార్కుల పట్ల కాలయముడిలా వ్యవహరిస్తామని హెచ్చరిస్తూ, రామగుండం అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దంపతులను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, నాయకులు అయోధ్య సింగ్, దీటి బాలరాజు, మహంకాళి స్వామి, అసిఫ్ పాషా, సలీం బెగ్, జాలి రాజమణి, మారెల్లి రాజిరెడ్డి, దేవేందర్ రెడ్డి, సాంబమూర్తి, చక్కల శ్రీనివాస్, సతీష్, మోహిద్ సన్నీ, అల్లి శంకర్, దూళికట్ట సతీష్ తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు
అభినందించిన ఐపీఎస్ అధి నేతలు కృష్ణప్రియ సంజీవ్ కుమార్

సుల్తానాబాద్, డిసెంబర్ 01(నినాదం): రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి 17 సంవత్సరాల బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సి హెచ్ ఖుషి, ఎండి అష్రఫ్, బి మణికంఠ, జి సుశాంత్ లు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఈనెల 1 నుండి 3 వ తేదీ వరకు ఖమ్మం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.వీరి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల విద్యార్థులు బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ, సతీష్, మమత విద్యార్థులు పాల్గొన్నారు.

3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

మహబూబాబాద్, నవంబర్ 1(నినాదం): సోమవారం జిల్లా గిరిజన భవనంలో డిసెంబర్ మూడో తారీఖున అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించనున్నారని. ఈ సందర్భంగా మానవ హక్కులు, దివ్యాంగుల శ్రేయస్సు మరియు సామాజిక సంక్షేమానికి సంబంధించి వివిధ కార్యక్రమాలు నిర్వహించబడునని జిల్లా సంక్షేమ అధికారి ఎం. సభిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు.దివ్యాంగులు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని దివ్యాంగ సంఘాల, అసోసియేషన్స్ ప్రతినిధులు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక సేవలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు, మరియు ఇతర కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా లోని సమస్త దివ్యాంగులు మరియు ప్రజలు కలిసి రావాలని, దివ్యాంగుల పట్ల గౌరవం మరియు ప్రేమను పెంపొందించే సంకల్పంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధం..
వాటిపై ఆజ్ఞలు పొడిగింపు

గోదావరిఖని, డిసెంబర్ 1(నినాదం): రామగుండం కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధాజ్ఞలను మరో నెలపాటు పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రోడ్లపై అసభ్య ప్రవర్తన, పెరుగుతున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని డిసెంబర్ 1 నుంచి జనవరి 1, 2026 వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే బి ఎన్ ఎస్ 223, ఫసలీ చట్టం మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డీజే సౌండ్స్, డ్రోన్‌ల వినియోగంపై నిషేధాన్ని కూడా మరో నెల పొడిగించారు. శబ్ద కాలుష్యం నివారణకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సిపి తెలిపారు. మైక్‌సెట్ వినియోగానికి సంబంధిత ఏసీపీ అనుమతి తప్పనిసరని పేర్కొన్నారు. అదేవిధంగా కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమల్లోకి వస్తుందని తెలిపారు.అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. శాంతిభద్రత కోసం పోలీసులకు ప్రజలు సహకరించాలని సిపి అంబర్ కిషోర్ ఝా కోరారు.

రామగుండం అభివృద్ధి పనులపై
ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమీక్ష

గోదావరిఖని, డిసెంబర్ 1(నినాదం): రామగుండం పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సోమవారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కార్పొరేషన్‌లో జరుగుతున్న పనుల పురో గతి, భవిష్యత్ ప్రణాళికల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కళ్యాణ్ నగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కొనసాగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి
అడ్వర్టయిజ్మెంట్ల బకాయిలను చెల్లించాలి.
జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన
టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్ మామిడి సోమయ్య
సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల భారీ ధర్నా

కుత్బుల్లాపూర్, డిసెంబరు 1 (నినాదం) : జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు సోమవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్ (సమాచారభవన్) ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెంది అనేక మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని జర్నలిస్టులు ముక్తకంఠంతో నిరసించారు.సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ధర్నానుద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో

ప్రభుత్వం లేదని తెలిపారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని అటకెక్కించారని, చిన్న మధ్య తరహా పత్రికలను సంక్షోభంలో పడేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందంటే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంతకంటే ఎక్కువగా అన్యాయం చేస్తోందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేశారని విమర్శించారు. సుప్రీకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విద్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలను ఎంపానెల్ లో చేర్చాలని, అడ్వర్టయిజ్మెంట్ పెంటింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య కోరారు. ఈ ధర్నాలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో–కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, ఆర్.వెంకటేశ్వర్లు, కుడుతాడి బాపురావు, ఎం.యాదగిరి, కె.పాండురంగారావు, వివిధ జిల్లాల నాయకులు కంతేటి రమాదేవి, పద్మనాభరావు, ఉదయ్ భాస్కర్ రెడ్డి, గిరిబాబు,అక్బర్ పాషా, పంతాటి రవీందర్, పి.గోపాల్, ఎం.గోపాల్, జక్కుల విజయకుమార్, స్వామిదాస్, మిట్టపల్లి మధు, సత్యగౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు, నీల నరేష్ , మల్లేష్, అశోక్,శంకర్, డప్పు రామస్వామి, శాంతి, సౌభాగ్యవతి, సుష్మ, మంజులారెడ్డి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ కు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ డీ ఎస్ జగన్ కు అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.

ఉప సర్పంచ్ పదవికి పెరిగిన క్రేజ్
ఆ నాయకుడు చూపుంత ఈ పదవి పైనే

కోదాడ (నినాదం): పంచాయతీ ఎన్నికల్లో ఉపసర్పంచ్ పదవికి క్రేజ్ పెరిగింది. గ్రామాల్లో చక్రం తిప్పే ముఖ్య నాయకులు అంతా ఇప్పుడు ఉప సర్పంచి పదవిపైన దృష్టి కేంద్రీకరించారు. రిజర్వేషన్లు అనుకూలంగా రావడంతో పాటు మహిళలకు 50 శాతం సర్పంచి స్థానాలు రిజర్వు కావడంతో చాలామంది బడా బాబులకు పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో కోదాడ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఉప సర్పంచ్ పదవి కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. ఉప సర్పంచ్ పదవి తమకు కన్ఫర్మ్ చేస్తే నిలబడే సర్పంచ్ అభ్యర్థికి ఆర్థికంగా కొంత సహాయం చేసేందుకు ముందుకు వస్తామనే ప్రతిపాదనలు కూడా వినిపిస్తున్నాయి. అనంతగిరి మండలంలో ఓ గ్రామంలో ఉప సర్పంచ్ పదవి కోసం 10 లక్షల వరకు డబ్బులు పెట్టుకుంటానని ఓ అభ్యర్థి ముందుకు వచ్చారు. దీనిని పట్టే ఉపసర్పంచ్



పదవికి ఎంత క్రేజీ వుందో అర్థమవుతుంది.

ఒక గ్రామంలో ఒక్కోలా ఖర్చు...

సర్పంచి, వార్డు సభ్యులుగా గెలవాలన్నా, ఉప సర్పంచిగా ఎన్నుకోవాలన్నా డబ్బే ప్రధాన బలం.

ఒక్కో గ్రామంలో ఒక్కో ఖర్చు అవుతుంది. పట్టణ దరిదాపుల్లోని గ్రామాల్లో రూ.50 లక్షలకు పైగా, మండలాలకు దూరంలోని పల్లెల్లో కనీసం రూ. 10 నుండి 20 లక్షల వరకు, పోటీ ఉన్నచోట్ల భారీగానే ఖర్చయ్యే అవకాశం ఉందని ఆశావహులు అంటున్నారు. ఈ నేపథ్యంలో అంత ఖర్చు పెట్టుకోలేని వారికి ఆయా నాయకులు, ఉప సర్పంచి అభ్యర్థులు ఆర్థికంగా అండగా నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. గెలిచాక పనులు అప్పగించాలని ఒప్పందం కుదుర్చుకుంటున్నారు.

వార్డు సభ్యుల ఎంపిక కీలకం :ఉప సర్పంచి

బరిలో ఉండే నాయకుడు ఎంపికలో నిలిచేందుకు గెలిచేవారిని, ప్రధాన అనుచరులను ఎంపిక చేసుకుంటున్నారు. ఉప సర్పంచి కావాలంటే వార్డు సభ్యులే కీలకం కానున్నారు. దీంతో చెప్పిన మాట వినేవారితోనే నామినేషన్ వేయించేందుకు సిద్ధం అయ్యారు. వారికి అవసరమైన నామపత్రాలు పన్నుల చెల్లింపు, ధ్రువపత్రాలు తీసుకోవడం పనులన్నీ ఆ నాయకులే చూస్తున్నారు.

రైతు నేపద్యం ఉన్న వాళ్లనే సర్పంచులుగా ఎన్నుకోండి
గ్రామీణ ఓటర్లకు టిఆర్పిఎస్ పిలుపు
టిఆర్పిఎస్ సేవలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాం .. త్వరలో జిల్లా నియోజకవర్గాల, అధ్యక్షులను నియమిస్తాం

జవహర్న గర్, డిసెంబర్ 1 (నినాదం): రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కులాలను మతాలను పరిగణలోకి తీసుకోకుండా రైతు నేపథ్యం ఉన్న వాళ్ళనే సర్పంచులుగా ఎన్నుకోవాలని టిఆర్పిఎస్ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని పిలుపునిచ్చారు. . రైతులే సర్పంచులుగా ఎన్నికైతే రైతు సమస్యలు తొందరగా పరిష్కరించబడతాయని ఆమె అన్నారు. సోమవారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రతి సోమవారం రైతు అన్నదాన కార్యక్రమం ఐదో విడత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిఆర్పిఎస్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస